## హస్త నక్షత్రము

హస్త నక్షత్రము 4 పాదములు కన్య రాశి యందు 10 భాగాల నుంచి 23 భాగాల 20 లిప్తల వరకు ఉండును.

మొదటి పాదము 10. 00 నుంచి 13. 20 - పూ

రెండవ పాదము 13. 20 నుంచి 16. 40 - షం

మూడవ పాదము 16. 40 నుంచి 20. 00 - ణా

నాలుగవ పాదము 20.00 నుంచి 23. 20 - ఢా

1. జనన సమయమున దశాధిపతి : చంద్రుడు దశ 10 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : బుధుడు
3. నక్షత్ర గణము : దేవ గణము
4. నాడి : ఆది నాడి
5. యోని : మహిష
6. రజ్జు: కంఠం
7. నక్షత్రము: సవ్య
8. జాతి : పురుష
9. ప్రవృత్తి : రాజస
10. స్థితివాత
11. జప సంఖ్య : 10, 000
12. నవధాన్యాలు: బియ్యము
13. ముఖము: తిరో
14. ఇష్ట దేవత: పార్వతి
15. అదృష్ట నక్షత్రము: మృగశిర
16. వ్యతిరేక నక్షత్రము: అశ్విని
17. వేద నక్షత్రము: మూల, శతభిష
18. వృక్షము: కుంకుడు
19. పక్షి : గద్ద

sakalapoojalu

20. అదృష్ట దిశ: దక్షిణ

21. అదృష్ట వారము: శుక్ర వారము

22. అదృష్ట రంగు: తెలుపు

23. ఉంగరపు రాయి : వజ్రము

24. వర్ణం : వైశ్య

25. అనుకూల నక్షత్రములు:మృగశిర, పునర్వసు, ఆశ్లేష ఉత్తర, జ్యేష్ట, పూర్వాభాద్ర, రేవతి

26. ప్రతికూల నక్షత్రములు: అశ్విని, భరణి, మఖ, పుబ్బ, స్వాతి, మూల, పూర్వాషాడ

27. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష: ద్విముఖి

## హస్త నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

ఒకటవ, రెండవ, నాలుగవ పాదములో ఏ శిశువు జన్మించినను దోషము లేదు. 3 వ పాదములో పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి సామాన్య దోషము కలదు. ఈ నక్షత్రము నందు జన్మించిన వారు నిర్దయులు, ఉద్రేక వంతులు, విషయాభిలాషులు, తన వృత్తిని తనే నిర్ణయించుకొని వ్యవహరింప సమర్ధులు, విశ్వాస పాత్రులు, కొంతమందిలో దైవ ప్రేరిత భావములు ఉండును, మనో బలహీనులు, స్థిర చిత్తము వుండదు, విసుగు నిరాశ, అపజయములు కలిగి మూడముగా కార్యములు నిర్వహింతురు, నీటి నియమాలు పాటింతురు, విపరీత భావములు కలిగి కొంత వరకు పక్షపాత బుద్ధి యుండును, తెలివి ఉత్సాహము వున్నాను మనస్తిమితము ఉండదు , వీరిలో చాలా మంది జీవిత భాగస్వామి నుండి లాభింతురు, ఇతరులతో అనుకూలముగా నుండు నేర్పరులు కారు, ఇతరుల కష్ట సుఖముల పాటింపక తమ కార్యముల పూర్తిగావించ సమర్ధులు, వీరికి లాటరీలు పేకాట మొదలగునవి లాభించవు ఈ నక్షత్రజాతకులు ఆకర్షణ కలిగి ఉంటారు. ఎదుటి వారి కష్టాలను సులువుగా అర్ధము చేసుకుంటారు. అడగ గనే సహాయము చెస్తా రు మంచి స్నేహితులు ఉంటారు. ప్రేమ వివాహాలు జీవితములో ప్రధాన ప్రస్తా వన ఔతుంది. వ్యహాలు రహస్యము అయినా కొదరికి మాత్రము చెప్తా రు చేసిన తప్పులను అడగకుండా మీకు మీరుగా తప్పు ఒప్పుకుంటారు. దూరప్రాత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, జివితములో మంచి మలుపులు తిరుగుతాయి . వృత్తి ఉద్యోగాలలో శక్తి సామర్ధ్యాలకు గుర్తిప్పు కొత కాలము వేచి ఉండాలి. న్యాయస్థా నాలను కూడా ఆశ్రయించవలసి ఉంటుంది. వీరి వద్ద సలహాలు తీసుకున్న

వారి కంటే వీరు తక్కువ స్థాయిలో ఉండడము వీరిని బాధిస్తుంది సర్దుకు పోవడము వలన వైవాహిక జివితము సజావుగా సాగుతుంది. స్వంత తెలివి తేటలతో వ్యాపారాలను అభివృద్ధి పరచి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తారు సహోదరీ వర్గము పటల్ల అభిమానము కలిగి ఉంటారు. అనుకున్న సముయములో ఇష్టమైన విద్య అభ్యసిస్తారు బంధువుల వలన కొన్ని అపోహలు ప్రచారములో ఉంటాయి. సంతానము పేరు ప్రతిష్టలు తెస్తారు స్త్రీలు అయినచో సౌందర్య వంతులై జీవిత భాగస్వామిని ప్రేమింతురు, యదార్ధము మాట్లాడి ఎక్కువ మందిని విరోధులుగా చేసుకొనుట వీరి ప్రత్యేకత. ఈ నక్షత్రపు వదూవరులకు హస్త ఏక నక్షత్రము పనికి రాదు, వదూవరులకు మధ్య నాడి అయినాను దోషములేదు, హస్త నక్షత్రము నందు జన్మించిన స్త్రీ కి మూల, శతభిషము నందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.

Sakalapoojalu